పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబర్ 27, 2018.

**కాకినాడలో బిసి భవనాలు, కాపు భవనాలు వెంటనే నిర్మాణాలు చేపట్టాలి - జిల్లాకలక్టర్ కార్తికేయ మిశ్రా**

కాకినాడలో బిసి, కాపు భవనాలు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని జిల్లాకలక్టర్ కార్తికేయ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారంనాడు మీ-కోసం ప్రజావాణిలో కలక్టరేట్‌లో వచ్చిన అర్జీలపై చేపట్టిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో కలక్టరు మాట్లాడుతూ కాకినాడ బిసి భవనం, కాపు భవనాల నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగిందని కాపు భవనం నిర్మాణంనకు రెండు ఎకరాలు అందజేయడం జరిగిందని, బిసి భవన్‌కు స్థల నిర్ధారణ వెంటనే చేయాలని కాకినాడ ఆర్‌డిఓనుకలక్టరు ఆదేశించారు. బుర్రిలంకలో నాటు సారా తయారీ పై వచ్చిన ఫిర్యాదులకు తక్షణ చర్యలు చేపట్టాలని కలక్టరు సూచించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు ప్రాధాన్యతను బట్టి వాటిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు. కాట్రేనికోనలో క్రొత్తపాలెం మరియు మల్లేటిమొగలలో ఫుట్‌పాత్ బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని కోరుతూ పెట్టిన అర్జీ పై పరిశీలించి ఫుట్‌పాత్ బ్రిడ్జి మంజూరు చేయడం జరిగిందని జేసి కలక్టర్‌కు తెలిపారు. దేవీపట్నం మండలంకు చెందిన మడక పార్వతి మంటూరు గ్రామంలో ఇళ్ళ నిర్మాణానికి ఐఏవై చెల్లింపులు చేయలేదని, యువతకు నైపుణ్యాభివృద్ధి చేయాలని దరఖాస్తు సమర్పించగా, పిఓ ఐటిడిఏ , సబ్ కలక్టర్ రంపచోడవరం వారు తగు చర్యలు చేపట్టి, అర్జీని పరిష్కరించారు. గొల్లప్రోలుకు చెందిన జి.సత్యవతి తన భూమి ఇంటి స్థలం పంచాయతీ ఆక్రమించుకుందని దరఖాస్తు చేయగా, విచారించి పరిష్కరించామని గొల్లప్రోలు తహశీల్దార్ తెలిపారు. తునికి చెందిన కె.తాతారావు తన భూమిని తన అన్న ఆక్రమించుకున్నాడని చేసిన దరఖాస్తుకు పెద్దాపురం ఆర్‌డిఓ విచారణ జరిపి పరిష్కరించామని తెలిపారు. సామర్లకోట సిఎస్‌ఏ గవర్నమెంట్ కళాశాలకు చెందిన విద్యార్థులు, తమ కళాశాలలో టాయిలెట్స్ నిర్మించాలని చేసిన దరఖాస్తు చేయగా, దాని పై తగు చర్యలు తీసుకోవాలని సామర్లకోట మున్సిపల్ కమీషనర్‌ను కలక్టరు ఆదేశించగా, టెండరు పిలిచి నిర్మాణాలు చేపడతామని ఆయన కలక్టర్‌కు తెలిపారు.

వచ్చిన ఫిర్యాదులు అర్జీలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని, 7 నుండి 10రోజులలోపు పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని కలక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, రాజమహేంద్రవరం, రంపచోడవరం సబ్ కలక్టర్‌లు సాయికాంత్ వర్మ, వినోద్ కుమార్, జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, ఆర్‌డిఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )